


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

బుధవారం 17 సెప్టెంబర్ 2025 | పేజీలు : 10




## క్రైస్తవులందరూ ఐక్యతతో సమాజంలో తమ అభివృద్ధిని సాధించుకోవాలి

క్రైస్తవులందరూ ఐక్యతగా ఉండి సమాజంలో తమ అభివృద్ధిని సాధించుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ వనపర్తి జిల్లాను సందర్శించారు. జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలతో నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో క్రిస్టియన్ మతస్తులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకునే అంశాల పై సమీక్ష నిర్వహించారు.

## ఫీజు తగ్గించి పేద విద్యార్థులను ఆదుకోవాలి

టీచర్లకు వారి శ్రమకు తగిన వేతనాలివ్వాలి

ట్రిపుల్ ఐటీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రైవేట్ టీచర్ల సమస్యను అసెంబ్లీలో కూడా లేవనెత్తుతా

విద్యా ప్రమాణాల పెంపు కోసం కృషి చేస్తా

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ

జడ్చర్లలో ఘనంగా ప్రైవేటు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



## విద్యా ప్రమాణాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

విద్యా ప్రమాణాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు, అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల విద్యా శాఖ, ఇంటర్మీడియట్ విద్య, సంక్షేమ, గురుకుల పాఠశాలల అధికారులతో  అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక వసతులు  కల్పించాలని అన్నారు. మౌలిక వసతులు  టాయిలెట్ లు, విద్యుత్, త్రాగు నీరు సౌకర్యం తదితర కనీస సౌకర్యాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో ప్రవేశాల పై చర్చించారు . అపార్ ఐడి (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ను విద్యార్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని, తల్లిదండ్రుల ఆధార్ కు వారి పిల్లలల ఆధార్ కార్డు లో అడ్రస్, పేరు వంటివి సరిగ్గా లేకుండా వేరుగా ఉంటే సరి చేయించుకొని అపార్ ఐడిని విద్యార్థులందరూ కచ్చితంగా జనరేషన్ చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు



# ఫీజు తగ్గించి పేద విద్యార్థులను ఆదుకోవాలి

టీచర్లకు వారి శ్రమకు తగిన వేతనాలివ్వాలి

ట్రిపుల్ ఐటీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రైవేట్ టీచర్ల సమస్యను అసెంబ్లీలో కూడా లేవనెత్తుతా

విద్యా ప్రమాణాల పెంపు కోసం కృషి చేస్తా

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ

జడ్చర్లలో ఘనంగా ప్రైవేటు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి** : ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేసే ఫీజులు తగ్గించి పేద విద్యార్థులను ఆదుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రైవేటు టీచర్ల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని వారి సమస్యలను అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. మార్కులు తక్కువ ఉంటే ఎవరు సిఫార్సు చేసినా ట్రిపుల్ ఐటీలో సీట్లు రావని, అందుకే విద్యార్థులు కష్టపడి చదివి మార్కులు తెచ్చుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీని సద్వినియోగం చేసుకోవాలని హితవు చెప్పారు.దమంగళవారం జడ్చర్ల కేంద్రంలోని చంద్ర గార్డెన్ లో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు అవార్డు ప్రదానోత్సవ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ,"గురువే గోవిందుడు ఉపాధ్యాయుడే భవిష్యత్తుకు మార్గదర్శి. ఒక వైద్యుడు ఒక్క రోగిని కాపాడతాడు, ఒక ఇంజనీరు ఒక్క ప్రాజెక్టు నిర్మిస్తాడు కానీ ఉపాధ్యాయుడు ఒక తరాన్ని తీర్చిదిద్దుతాడని" కితాబిచ్చారు. టీచర్లు అందిస్తున్న జ్ఞానం వల్లే సమాజం అభివృద్ధి దిశగా సాగుతోందని చెప్పారు. నేటి పిల్లలు భావి భారత పౌరులుగా ఎదగడానికి కారణం గురువులు మాత్రమేనని పేర్కొన్నారు. టీచర్లు ఏడాదిలో 365 రోజులు కూడా పని చేస్తారన్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటే కేవలం ఉద్యోగం కాదని, అది ఒక త్యాగం, ఒక సేవ అని నిస్వార్థంగా సమాజం కోసం, విద్యార్థుల కోసం టీచర్లు అందిస్తున్న సేవకు ఈ అవార్డులు ఒక గుర్తింపు అని చెప్పారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడటంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కూడా అపారమైనదనీ అభిప్రాయపడ్డారు. జడ్చర్ల నియోజకవర్గంలో విద్యా ప్రమాణాలు మరింత పెంచడానికి తాను, తన వంతుగా కృషి చేస్తానని పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి చేస్తానని, డిజిటల్ ఎడ్యుకేషన్ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి కృషి చేస్తానన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో యజమాన్యాలు పేద విద్యార్థులకు ఫీజులను తగ్గించి అందరూ చదువుకొనేందుకు అవకాశం ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి కోరారు. అధిక ఫీజులతో పేద విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలను పెంచి వారిని ఆదుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ సమస్యలకు సంబంధించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అవకాశం వస్తే మాట్లాడుతానని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధిస్తే జడ్చర్ల సమీపంలో ఉన్న త్రిబుల్ ఐటీ పాఠశాలలో చదువుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చినప్పుడు ఎమ్మెల్యే కాదు కదా సీఎం చెప్పినా ట్రిపుల్ ఐటీలో సీటు రాదని, అందుకే విద్యార్థులు కష్టపడి చదువుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలని హితవు పలికారు. రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాలను అందరితో కలిసి ఘనంగా నిర్వహించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు. కాగా ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని మంజుల దేవి, ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, ఉపాధ్యక్షురాలు పడాల రేణుక, జాయింట్ సెక్రటరీలు సందీప్, అనూష, రాష్ట్ర సంగీత నాటక రంగా అకాడమీ మాజీ చైర్మన్ బి శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి ధ్రువ, స్థానిక కౌన్సిలర్లు రమేష్, ఉమాదేవి, రాజు, సీనియర్ కాంగ్రెస్ నేతలు నిత్యానందం, అశోక్ యాదవ్, బుక్కా వెంకటేశం, సరఫరాజ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** విద్యా ప్రమాణాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు, అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల విద్యా శాఖ, ఇంటర్మీడియట్ విద్య, సంక్షేమ, గురుకుల పాఠశాలల అధికారులతో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. మౌలిక వసతులు టాయిలెట్ లు, విద్యుత్, త్రాగు నీరు సౌకర్యం తదితర కనీస సౌకర్యాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో ప్రవేశాల పై చర్చించారు . అపార్ ఐడి (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ను విద్యార్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని, తల్లిదండ్రుల ఆధార్ కు వారి పిల్లలల ఆధార్ కార్డు లో అడ్రస్, పేరు వంటివి సరిగ్గా లేకుండా వేరుగా ఉంటే సరి చేయించుకొని అపార్ ఐడిని విద్యార్థులందరూ కచ్చితంగా జనరేషన్ చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలలో కళాశాలలో సీసీటీవీలు ఎన్నున్నాయి ఎన్ని పనిచేస్తున్నాయని, ఆర్.ఓ. వాటర్ ప్లాంట్లు, కంప్యూటర్లు, బిల్డింగ్ రిపేర్లు, విద్యుత్ టాయిలెట్లు వంటి వాటిని ఎంఈవో లు, ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కేజీబివి, రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో హెల్త్ చెకప్ లు అయినాయా అని సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్.ఎ-1, ఎఫ్.ఎ-2 పరీక్షలు, విద్యార్థులకు వచ్చిన మార్కుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 22 నుంచి నిర్వహించే ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు, ఎంఈవో లు, ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ మండల సమీకృత భవనాల నిర్మించుటకు మంత్రి వాకిటి శ్రీహరి వినతి పత్రం అందజేత :

**(ప్రజా జ్యోతి) సెప్టెంబర్/16/2025** కృష్ణ మండల ఎంపీడీఓ మరియు ఇతర ప్రభుత్వ మండల సమీకృత భవనాలను నిర్మించుటక తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక , మత్స్యశాఖ , డైరీ డెవలప్మెంట్ , క్రీడకు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి వినతి పత్రం అందించడం జరిగినది , వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పని ప్రారంభించాలని ఆదేశాలివ్వడం జరిగినది. కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ పాటిల్ , సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్డిఆర్ఎఫ్ నిధుల వినియోగానికి సంబంధించిన యూసీలు సమర్పించాలి

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** గతేడాది వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, భవనాల మరమ్మతుల కోసం మంజూరైన ఎస్డిఆర్ఎఫ్ నిధుల వినియోగానికి సంబంధించి వేగంగా యూసీలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ఎస్ డి ఆర్ ఎఫ్ నిధుల వినియోగానికి సంబంధించిన అంశంపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, భవనాల మరమ్మతుల కోసం మంజూరైన నిధుల వినియోగానికి సంబంధించి వేగంగా యూసీలు సమర్పించాలని ఆదేశించారు. పనులు పూర్తిచేసి సమర్పించడంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. అదేవిధంగా, కొత్త మరమ్మతు పనులకు సంబంధించి ప్రతిపాదనలు ఫోటోతో సహా పంపించాలని తెలియజేశారు.




అధికారులు తమ పరిధిలోని మరమ్మత్తు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు డి సెక్షన్ ద్వారా ఎంత త్వరగా ఇస్తే అంత త్వరగా పనులు మంజూరు అవుతాయని తెలిపారు. తద్వారా పనులు కూడా వేగంగా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని సూచించారు. ఈ వారంలోగా ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అధికారులు పంపించే ప్రతిపాదనలకు సంబంధించి రిపేర్ వర్క్స్ యొక్క ఫోటోలు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ మధు, డి సెక్షన్ సూపర్డెంట్ మదన్, మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులందరూ ఐక్యతతో సమాజంలో తమ అభివృద్ధిని సాధించుకోవాలి

**– తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** క్రైస్తవులందరూ ఐక్యతగా ఉండి సమాజంలో తమ అభివృద్ధిని సాధించుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ వనపర్తి జిల్లాను సందర్శించారు. జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలతో నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో క్రిస్టియన్ మతస్తులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకునే అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం నడుస్తుందని, అన్ని కులాలను సమానంగా ఆదరిస్తూ, అన్నీ కులాలు, మతాల అభివృద్ధికి కృషి చేస్తున్నందున జిల్లాలోని క్రైస్తవ సోదరులు అందరూ సమిష్టిగా ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రైస్తవులకు వెంకటాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి అనుమతి ఇవ్వడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అక్కడ ప్రార్థనా స్థలం నిర్మించుకోవడానికి అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో క్రైస్తవుల సమాధులకు స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా క్రైస్తవులకు అందాల్సిన అన్ని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్రైస్తవులకు బి.సి.(సి) కుల ధృవీకరణ పత్రం జారీ విషయంలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రైస్తవులకు వనపర్తి పట్టణంలో ఇప్పటికే సమాధుల కొరకు 2 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని దానికి ప్రహరీ నిర్మించుకునేందుకు రూ.30 లక్షల నిధులు సైతం మంజూరు చేసినట్లు తెలిపారు. అట్టి స్థలంలో గుట్టలు, రాళ్ళు ఉన్నాయని అంటున్నందున దానిని కొంతవరకు చదును చేయించి మౌలిక వసతులు కల్పించేందుకు ఇప్పటికే కేటాయించిన రూ. 30 లక్షల నిధులకు అదనంగా మరిన్ని నిధుల



మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే అమడబాకుల తండాలో క్రైస్తవ ప్రార్థనా మందిరానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. వెంకటాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని క్రైస్తవ ప్రార్థనా స్థలాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు ఇప్పటికే జిల్లాలో ఉచిత్నంగా కుట్టు మిషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా మైనార్టీలకు అమలు చేసే అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో పారదర్శకంగా అర్హులైన వారికి అందేవిధంగా చూస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. భారత దేశంలో క్రైస్తవులు అణచివేతకు గురి అవుతున్నారని, ఇటు ఎస్సీ సర్టిఫికెట్ దొరకక అటు బి.సి. (సి) సర్టిఫికెట్ దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో క్రైస్తవ ప్రార్థనా మందిరాలు నిర్మించుకోవడానికి ఇతర మతస్తులు అడ్డుపడుతున్నారని అదే విధంగా ప్రభుత్వ పరంగాను చర్చిల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదన్నారు. తమ స్వంత ఇళ్లలోనే చర్చిగా చేసుకొని సువార్తలు చెప్పుకుందామనుకుంటే కూడా అభ్యంతరాలు తెలుపుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చాలా వివక్షకు గురవుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో మండలంలో చర్చి నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలకు కేటాయించాలని, ప్రతి గ్రామంలో సమాధుల కొరకు స్థలం కేటాయించాలని వాటికి ప్రహరీలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో పట్టణ కేంద్రంలో క్రిస్టియన్ సామాజిక భవనం మంజూరు చేయాలని కోరారు. మైనారిటీ ముస్లింలకు హజ్ యాత్రకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నట్లే క్రైస్తవులకు జెరూసలేం యాత్రకు వెళ్ళేందుకు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందజేయాలని కోరారు. క్రైస్తవులు తమ ఇళ్ళలో ప్రార్థన చేసుకునే హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జలుద్దీన్, జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నర్వలో యూరియా కోసం అన్నదాతలు పడిగాపులు

**టోకెన్ల కోసం గంటల తరబడి క్యూ కట్టిన అందని వైనం**



**నర్వ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సింగల్ విండో సెంటర్ వద్ద, గ్రోమోర్ ఎరువుల దుకాణం వద్ద యూరియా బస్తాల కోసం మండలంలో న్యాయ గ్రామాల రైతులు బారులు తీశారు. టోకెన్ నంబర్ వచ్చినప్పటికీ యూరియా పంపిణీ జరగకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉదయం నుంచే వరుసలో నిలబడి యూరియా ఎరువుల కోసం ఎదురుచూస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రైతులు వరుస సంఖ్యలో రాకపోవడం, సరఫరా ఆలస్యం కారణంగా సెంటర్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మేము గంటల తరబడి క్యూలలో నిలబడి ఉన్నాం. కానీ టోకెన్లు ఇచ్చి మభ్యపెడుతున్నారు. వెంటనే ఎరువులు పంపిణీ చేయాలి" అని రైతులు డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా ఉండేందుకుపోలీసులు రంగంలోకి దిగారు. రైతులు అయితే ఎరువుల పంపిణీని పోలీస్ బందోబస్తు మధ్యనే చేపట్టాలని కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎల్లేని, సుధాకర్ రావు

**–కొల్లాపూర్ నియోజక వర్గ బిజెపి పార్టీ ఇంచార్జి ఎల్లేని సుధాకరావు**

**–నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి**

**–బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య**

**–చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య**

**–చిన్నంబావి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ**



**చిన్నంబావి.మండలం సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నదగడ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త భగవంతు గారి తల్లి బిచ్చమ్మ ఇటీవల మరణించగా మంగళవారం విషయం తెలిసిన వెంటనే, కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఎల్లేని సుధాకర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య గారి సమాచారం మేరకు ఎల్లేని, సుధాకర్ రావు ఆ గ్రామానికి చేరుకొని, ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా సభ్యురాలు రాధమ్మ పార్టీకి అందించిన సేవలను ఆయన అభినందించారు. ఇలాంటి నిబద్ధత గల కార్యకర్త పార్టీకి ఎంతో అవసరమని, ఎల్లప్పుడూ వారి కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని హామీ ఇస్తూ ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, అలాగే చిన్నదగడ వెంకటస్వామి, డి. వెంకటయ్య, మీనిగా బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లు పూర్తి





## నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత అధికారుల కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

### ు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం ఆవరణలో జరిగే జాతీయ పతాకావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా బుధవారం ఉదయం 9-45 గంటలకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నాగర్ కర్నూల్, 9-50 ని?లకు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, అనంతరం ఉదయం 9-55 గంటలకు ముఖ్య అతిథి అయిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, వస్తారని ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథి అయిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10-05 గంటలకు ముఖ్య అతిథి సందేశం ఉంటుందన్నారు. అనంతరం ఉదయం 10-30 గంటలకు జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 10-50 ని.ఎలకు వందన సమర్పణ, ఉంటుందని కావున ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు, ఇట్టి కార్యక్రమము నందు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపినారు. ప్రభుత్వ సూచనల మేరకు చేపట్టిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేశామని కలెక్టర్ వివరించారు.

# ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించడం లేదు



– బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ఆగస్టు 15 1947న దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణ మాత్రం నిజాం నియంతృత్వం రజాకార్ల ఆకృత్యాల మధ్య వందేమాతరం ఉచ్చారణ నేరమై జాతీయ జెండా నిషేధానికి గురైందని ఖాసీం రజ్వీ ఆధ్వర్యంలోని రజాకర్లు మనుషులను వరుసలో నిలబెట్టి కాల్చి చంపడం చెట్లకు కట్టి సామూహికంగా ఉరి తీయడం మహిళలచే నగ్నంగా బతుకమ్మలాడించడం హత్యలు అత్యాచారాలు దోపిడీలు దొమ్మిలు నిజాం రాజ్యంలో ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారని విమర్శించారు. మహారాష్ట్ర కర్ణాటక పలు జిల్లాలతో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో కలపకుండా ఇస్లామిక్ దేశంగా చేసే ప్రయత్నంలో ఉండగా ఆపరేషన్ పోలో సైనిక చర్య ధార ఉక్కుమనిషి భారత ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజం 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు లొంగిపోవడంతో స్వాతంత్ర సిద్ధించిందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామన్న టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం మతోన్మాద ఎంఐఎంకు భయపడి పార్టీ ఆఫీసులో తప్ప అధికారికంగా నిర్వహించడం లేదని కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో అధికారికంగా విమోచన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని రేపు బుధవారం కూడా అధికారిక విమోచన దినోత్సవానికి భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పట్నవిస్ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పాల్గొంటున్నారని 2029లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్రమంతా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా కోశాధికారి వండారు కుమారస్వామి బండారు కుమారస్వామి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు పరిశీలించిన ఎస్సై రమేష్



**నర్వ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో సీసీ కెమెరాలను ఎస్ఐ షబ్బత్తి రమేష్ మంగళవారం ఉదయం పర్యవేక్షించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద భద్రతా ఏర్పాట్లు, కెమెరాల పనితీరును ఆయన సమీక్షించారు. సెంటర్ పరిసరాల్లో ఎలాంటి గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు పర్యవేక్షణ కొనసా గిస్తున్నారని ఎస్ఐ తెలిపారు. వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రత మరింత బలోపేతం అవుతుందని, ఎస్సై రమేష్ పేర్కొన్నారు.

## ఆలయ భివృద్దికి అన్నివిధాలా సహకరిస్తా

-ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ :సెప్టెంబర్ 16ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సీసీ రోడ్డు పనులను మంగళవారం ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాసవి మాత కరుణాకటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే అన్నారు.ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు 55వ, దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానించారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,డైరెక్టర్లు మహేష్, ఉజ్వల్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాచిపెద్ది శివకుమార్, సాయి బాలాజీ, సిండికేట్ నిర్వాహకులు హకీం రాజేష్, కమిటీ నిర్వాహకులు చంద్రశేఖర్,చందు రాజయ్య, కిరణ్, బాదం రమేష్, శ్రీనివాసులు,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంధం ప్రసాద్,మాజీ ఎంపీపీ కోటయ్య, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు ఉన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని విద్యార్థులు నిరసన

పెండింగ్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోతే నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తాం:ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి 8500 కోట్ల స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ తెలిపారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో స్థానిక స్వామి వివేకానంద చౌరస్తాలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులతో కలిసి 167 జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న విద్యార్థుల సమస్యలను పట్టించుకునే వారే లేరని నిరుపేద కుటుంబంలో పుట్టిన తాను ఇంటర్ పూర్తి చేసేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు వివిధ గ్రామాల నుండి వచ్చి హాస్టల్లో ఉండి చదువును కొనసాగిస్తుంటే ప్రభుత్వం మాత్రం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో తమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్పులను విడుదల చేయాలని సంవత్సరాల



తరబడి ఫీజు న్యూ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 8,500 కోట్లకు ఏర్పడి పెండింగ్లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ పథకాలకు తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయని యెడల ఏబీవీపీ ఉద్యమం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

బిజెపి శ్రేణులు గువ్వల బాలరాజుకు ఘన స్వాగతం పలుకాలి
రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం కేంద్రంలో బుధవారం బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బిజెపి పార్టీరాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అమ్రాబాద్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తలసమావేశానికి అధ్యక్షత బొద్దుపల్లి శ్రీనివాస్ వహించగా, ముఖ్యఅతిథిగా సోలంకి శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ రాష్ట్ర బిజెపి పార్టీలో చేరిన తర్వాత మొట్టమొదటిసారి నల్లమల్ల గడ్డ అచ్చంపేట ప్రాంతానికి వస్తున్నా నేపథ్యంలో.. కార్యకర్తలు బిజెపి పార్టీ అభిమానులు జాతీయ భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ కి స్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అవినీతి ప్రజా పాలన ను అంతం చేసే వరకు కార్యకర్తలు నిష్క నిష్క్రమించవద్దని సోలంకి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అచ్చంపేట బిజెపి ఎమ్మెల్యేగా గువ్వల బాలరాజును గెలిపించి.. నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేసి.. భారత ప్రధానినరేంద్ర మోడీకి కానుకగా




ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన జోష్యం చెప్పారు. కాగా గువ్వల బీజేపీలో చేరిన తర్వాత బిజెపి శ్రేణుల్లో ఉత్సవం పెరిగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అచ్చంపేట ప్రాంతంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కి గట్టి పోటీ ఇవ్వనున్నదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. కార్యకర్తల సమావేశంలో బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు, అమ్రాబాద్ ఎలక్షన్ ఇంచార్జ్ బల్మూరు జానకి, జిల్లా కార్యదర్శి వరికుప్పల అంజి, జిల్లా నాయకులు గోలి రాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రామోజీ, నోముల చంద్రయ్య గౌడ్, నోముల శంకర్ గౌడ్, రామకృష్ణ, అశోక్,బాలకృష్ణ, ప్రసాద్ రామచంద్రయ్య లక్ష్మీనారాయణ శంకర్, డీజే రాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు

## వై శాఖపూర్ పాఠశాలలో ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

3 ఆకారంలో కూర్చుని అబ్బురపరిచిన విద్యార్థులు

**పెబ్బేరు సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):**పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామంలో జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10వ తారీఖున అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం నిర్వహిస్తారని ఓజోన్ పొర క్షీణత తో వాతావరణం పై పడే



ప్రభావం గురించి ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన, సంరక్షణ చర్యలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ఓజోన్ పొర ఆకృతిలో కూర్చుని అబ్బురపరిచిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొనరు

## డిజిటల్ లైబ్రరీ ఒక మైలురాయి లాంటిది

-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి** డిజిటల్ లైబ్రరీ మైలురాయి కానుందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని జిల్లా లైబ్రరీలో పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి, లైబ్రరీలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ ద్వారా విద్యార్థులు, ఉద్యోగార్థులు, పరిశోధకులు ఆధునిక సాంకేతిక వనరులను వినియోగించుకునే అవకాశం లభించనుందని అన్నారు. పుస్తకాలతో పాటు డిజిటల్ కంటెంట్, ఈ-బుక్స్, ఆన్లైన్ లెర్నింగ్ మెటీరియల్,కంప్యూటర్ సౌకర్యం అందుబాటు లోకి రానున్నాయని,భవిష్యత్ తరాలకు విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం చేరవేయాలనే దృక్పథంతో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటుచేయడం జరిగిందని, సమాచార సాంకేతికతలో ముందంజ వేయడానికి, గ్రామీణ,పట్టణ విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు డిజిటల్ లైబ్రరీ ఒక మైలురాయి కానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు,లైబ్రరీ చైర్మెన్ రాజేందర్ గారు,డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## వైకల్యం గల పిల్లలపట్ల వివక్ష చూపరాదు

-లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తాన




**నాగర్ కర్నూల్ (టౌన్) సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని భవిత విలీన విద్య వనరుల కేంద్రంలో త్వరలో జరగబోయే వరల్డ్ డెఫ్ డేపై నిర్వహణపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తాన హాజరై ప్రసంగిస్తూ సమాజంలో వైకల్యం గల పిల్లల పట్ల వివక్ష చూపరాదని వారికి ప్రత్యేక వసతులు కల్పించి వారిని అందరితో సమానంగా చూడాలని అన్నారు. అనంతరం చిన్నారులతో మాట్లాడి వారి సమస్యలను, వారికి కల్పిస్తున్న వసతులను గురించి అడిగి తెలుసుకుని,ఎవ్వరు అధైర్య పడవద్దని వైకల్యంగలవారు ఎంతోమంది కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించారని, అందరూ వారికి ఇష్టమైన రంగంలో రాణించి జీవితంలో ఉన్నతస్థితిలో స్థిరపడాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఈ.ఎన్.టి డాక్టర్ చే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. అనంతరం చిన్నారులకు పండ్లు,బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేసారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ భరద్వాజ్,పాఠశాల నిర్వాహకుడు ప్రకాష్, చిన్నారులు పాల్గొన్నారు.

# చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

- ఉపాధ్యాయులు విద్యార్థులకు పోక్సో చట్టంపై నిరంతర అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** పోక్సో చట్టంపై విస్తృత అవగాహన కల్పించి, సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సూచన మేరకు, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ తరపున ఉపాధ్యాయులకు పోక్సో చట్టంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో అందరి పాత్ర ఉంటుందని, ఉపాధ్యాయుల పాత్ర మరీ ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పిల్లలకి థర్డ్ పేరెంట్ గా వ్యవహరించాలని, వారిపై ఎల్లప్పుడూ ఒక దృష్టి పెట్టి తప్పుడు మార్గంలో వెళ్లకుండా చర్య తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల విషయంలోనూ టీచర్ల బాధ్యత కీలకమని, అలాంటివి దృష్టికి వచ్చినప్పుడు 1098 నెంబర్ కి కాల్ చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. బాల్యవివాహాల విషయంలో 18 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. అదేవిధంగా కట్నం అనేది కూడా నేరమని దీనిని కూడా అరికట్టాలని చెప్పారు. ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు, ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని తెలియజేశారు. సమాజంలో అందరూ కలిసికట్టుగా ఒక అంశాన్ని లేవనెత్తినప్పుడే నేరాలు జరగకుండా నివారించవచ్చని చెప్పారు. ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించి పోక్సో చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని, చక్కటి వనపర్తి నిర్మాణానికి కృషి చేయాలని తెలియజేశారు. జిల్లాలో అనేక విషయాల్లో కలెక్టర్ సహకారం పోలీస్ శాఖకు అందుతుందని, ఈ ఏడాది సైబర్ నేరాలను కూడా గణనీయంగా తగ్గించగలిగామని ఎస్పీ తెలిపారు. ఇప్పుడు పోక్సో కేసులను కూడా తగ్గించేందుకు కృషి చేస్తామని తెలిపారు. చిన్నారులపై జరిగే అఘాయిత్యాలపై ప్రతి ఒక్కరూ గలం విప్పాలని చెప్పారు. పోక్సో చట్టం గురించి క్విజ్ నిర్వహించి, అందులోని ప్రశ్నల గురించి అందరికీ ఎస్పీ సవివరంగా తెలియజేశారు. చట్టం గురించి ఉపాధ్యాయుల్లో ఉన్న అనుమానాలను ఎస్పీ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం పై అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిట్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు శాఖ సిబ్బంది, ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

## డైలీ వైజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

›ఉన్న జీతాలను తగ్గిస్తూ కోత విధిస్తూ ఇవ్వాలని తెచ్చిన జీవో 64 ను రద్దు చేయాలి
›డైలీ వైజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలి అని క్యాంప్ ఆఫీస్ ముట్టడి
›సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్





నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి డైలీ వెజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉన్న జీతాలను తగ్గిస్తూ ఇవ్వాలని తెచ్చిన జీవోను రద్దు చేయాలని ఐదు రోజులుగా నిలవధిక సమ్మె చేస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సిఐటియు జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం పిలుపుమేరకు అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం డైలీ వెజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో క్యాంప్ ఆఫీస్ ముందు కూర్చొని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని క్యాంప్ ఆఫీస్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో డైలీ వైస్ వర్కర్స్ కాంటినెంట్ అవుట్ సోర్సింగ్ విధానంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లోని హాస్టల్స్ ఆశ్రమ పాఠశాల ఎస్ఎంఎస్ హాస్టల్స్ లలో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని అనేకసార్లు ప్రభుత్వానికి అధికారులకు మంత్రులకు ఎమ్మెల్యేలకు విన్నవించుకున్న పరిష్కారం చేయని యెడల నిరవధిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు వర్క్ హాస్టల్స్ లో పనిచేస్తున్న వర్కర్స్ గొంతెమ్మ కోరికలు అడగట్లేదని బంజారాహిల్స్ లో బాంగ్లాలు అడగట్లేదు పొట్టకూటి కోసం కుటుంబం గడవడం కోసం ఇస్తున్న జీతాలను తగ్గించి ఇవ్వాలని జీవోలు తీసుకొస్తే మేము ఎట్లా మా కుటుంబాలు ఎట్లా గడవాలని అడుగుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి తెచ్చిన జీవోను రద్దుచేసి మిగతా జిల్లాల్లో టైం స్కేల్ పక్కనే ఉన్న నల్గొండ జిల్లాలో ఒకరు నాగర్కర్నూల్ లో ఒకరు అక్కడ టైం స్కేల్ అమలు చేస్తూ జీతాలు ఇస్తున్నారు ఈ జిల్లాల్లో మాత్రం కోతలు విధిస్తూ వేతనాలు ఇస్తున్నారు. ఇది చాలా దుర్మార్గం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము వారి యొక్క సమస్యల పరిష్కారం కోసం ఇక్కడ ఉండే స్థానిక ఎమ్మెల్యే చొరవ చేసుకుని మంత్రి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్, డైలీ వైజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ జిల్లా అధ్యక్షులు పర్వతాలు, కార్యదర్శి హెూం ప్రకాష్ అంజన్న పద్మ సుభద్ర రాములమ్మ బాలమ్మ రాములు వెంకటేష్ భాస్కర్ హరీష్ తదితరులు ఉన్నారు.

## శ్రీశైలంలో అక్టోబర్ 22 నుంచి కార్తీక మాసోత్సవాలు



నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి (శ్రీశైల మల్లన్న క్షేత్రంలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 21 వరకు కార్తీక మాసోత్సవాలు జరగనున్నాయి.అక్టోబర్ 24న,మొదటి కార్తీక శుక్రవారం కృష్ణమ్మకు నది హారతి,నవంబర్ 1న, గంగాధర మండపం వద్ద కోటి దీపోత్సవం, 5న, జ్వాలాతోరణం,ప్రతి సోమవారం లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శని,ఆది, సోమవారం పౌర్ణమి రోజులలో సామూహిక అభిషేకాలను నిలిపివేయనున్నామని, సాధారణ రోజులలో పరిమిత అనుమతిస్తామని తెలిపారు.

## క్రీడలతో..మానసిక ఉల్లాసం

నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి
మండల విద్యాధికారి జీవన్ కుమార్





**నాగర్ కర్నూల్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
క్రీడలతో విద్యార్థినిల్లో మానసిక ఉల్లాసం పెరుగుతుందని ఎంఈఓ జీవన్ కుమార్ అన్నారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో మంగళవారం మండల స్థాయి 69వ ఎస్జీఎఫ్ క్రీడాపోటీలను మండల విద్యాధికారి జీవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటలు ఆడడం వల్ల విద్యార్థుల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసిక ఉల్లాసం పెరిగి, నాయకత్వ లక్షణాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో పోటీలలో ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ కార్యదర్శి పాండు, పీడీలు స్వరూప, నాగేశ్వరరావు, చంద్రకళ, సూర్యనారాయణ, పీఈటీలు మల్లేష్, వెంకటేష్, రాజు, శ్రీను, నరేష్, రవి, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు గదుల అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయాలి

గండీడ్,హన్వాడ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా పరిధి లోని గండీడ్ మండలం లో బి.సి.వసతి గృహం, గిరిజన సంక్షేమ శాఖ మినీ గురుకుల పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ బి.సి.బాలుర వసతి గృహం అదనపు తరగతి గదులు అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయుటకు అంచనాలు రూపొందించి పంపించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గండీడ్ మండలం లో పర్యటించారు. మండల కేంద్రం లో ప్రభుత్వ బి. సి.బాలుర వసతి గృహాన్ని, గిరిజన సంక్షేమ మినీ గురుకుల పాఠశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహంలో వంట గది, స్టోర్ రూమ్, డార్మిటరీ పరిశీలించి సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. వసతి గృహం పక్కనే అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు నిర్మించి అసంపూర్తిగా వదిలివేసిన భవనంను కలెక్టర్ పరిశీలించారు. 2017 సంవత్సరం లో అదనపు తరగతి గదులను నిర్మించి ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ తదితర పనులు పూర్తి కాక అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని బి.సి.అభివృద్ధి అధికారిని వివరించారు. అసంపూర్తి పనులు పూర్తి చేయుటకు అంచనా ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండలంలో ఉన్న సంక్షేమ మినీ గురుకుల బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టోర్ రూం, వంటగదిని పరిశీలించారు. వంట గదిలో మధ్యాహ్న భోజనం కు వండిన భోజనాన్ని పరిశీలించి పప్పు, చారు ఒకటే లాగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం మెనూ ప్రకారం పెట్టారా? అని అడిగగా మెనూ ప్రకారం ఉదయం ఇడ్లీ కి బదులుగా టమాటా రైస్ పెట్టారని హెడ్ మాస్టర్ వివరించారు. ఇడ్లీ పిండి లేనందున సరఫరా కానందున టమోటా రైస్ పెట్టినట్లు తెలిపారు. పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది జాగ్రత్తగా పరిశుభ్రంగా ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఐదవ తరగతి గదిలోకి వెళ్ళి పాఠశాలలో బోధన, కల్పిస్తున్న మౌలిక వసతులు, అందిస్తున్న విద్య, మధ్యాహ్న భోజనం పై విద్యార్థులను కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. హెల్త్ చెకప్ గురించి వాకబు చేశారు టాయిలెట్స్ ఉన్నాయా ? ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఎం.పి.డి. ఓ.ను పర్యవేక్షణ చేయాలని సూచించారు. గండిడ్ మండలం పగిడియాల గ్రామంలో పల్లె దవాఖాన, ఆయుష్ ఆరోగ్య మందిరం, అంగన్వాడి కేంద్రంలను ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పల్లె దవాఖాన సందర్శించి ఆశా వర్కర్స్ తో పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి అని



అడగడం తో పాటు ఈ.డి.డి, ఓ.పి నమోదులను పరిశీలించారు. గర్భిణీ లు, మాతా శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాతా, శిశు సంరక్షణ, గర్భిణీ స్త్రీల చెకప్, హై రిస్క్ కేసుల చికిత్స తదితర అంశాలపై వారికి అవగాహన కలిగించాలి అన్నారు. అదే విధంగా రక్త హీనత ఉన్న మహిళలకు కూడా ప్రత్యేక శ్రద్ధ కనపరచి చికిత్స అందించాలని అన్నారు. అనంతరం పూర్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీకేంద్రం 1 అంగన్వాడీకేంద్రం 2ని తనిఖీ చేశారు. అంగన్వాడీ.1 లోని మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు అనగా మొత్తం 15 మంది పిల్లలు ఉన్నారని అంగన్వాడీ.2 లోని మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. మొత్తం 20 మంది పిల్లలు ఉన్నారు అని, రెండు అంగన్వాడి కేంద్రాలు ఒకే చోట నిర్వహణ గురించి పరిశీలించి తగిన సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారు?, వాళ్లకు ఈ రోజు గుడ్లు పెట్టారా? లేదా అని తెలుసుకున్నారు. పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు పౌష్టిక ఆహారం,గుడ్లు సక్రమంగా అంద చేయాలని,వారి బరువు, ఎత్తు పర్యవేక్షణ చేయాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. హన్వాడ మండలం లో పర్యటించిన కలెక్టర్ హన్వాడ మండలం లో కోతులాబాద్ గ్రామం పి.హెచ్.సి.ని, రామన్న పల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలించారు. పి.హెచ్.సి.లో ఓ.పి.నమోదు. ఎటువంటి కేసులు వస్తున్నాయి అని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. జ్వరం, దగ్గు, జలుబు ఒళ్ళు నొప్పుల తో వస్తున్నారని తెలిపారు. ఈనెల డెంగ్యూ కేసులు ఏమైనా వచ్చాయా అని అడిగారు, ఆసుపత్రిలో మందులు మందుల గది, ల్యాబ్ రూం ను పరిశీలించారు అనంతరం రామన్నపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రగతి పై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సమీక్షించారు. కలెక్టర్ వెంట బి.సి.అభివృద్ధి అధికారిణి ఇందిర, మండల, గ్రామ అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకకు విస్తృత ఏర్పాట్లు

-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**నాగర్ కర్నూల్: సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి** నేడు నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నిర్వహించనున్న ఈ వేడుకల ఏర్పాట్లను మంగళవారం ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించి,ఏర్పాట్లపై అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని కలెక్టర్ అన్నారు.ముఖ్య అతిథులు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు.వేదిక, సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి గురించి సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం



చేశారు.కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు,ఏ.ఓ చంద్రశేఖర్, తహసిల్దార్ తబితా రాణి ఉన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులే

-సిపిఐ రాష్ట్ర వర్గ సభ్యులు బాల నరసింహ



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనని,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రేణులు సాగించిన మట్టి మనుషుల మహా విప్లవం సాయిధ పోరాటం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎండి ఫయాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయం లక్ష్మణాచారి భవన్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సాయుధ పోరాట అర్థాన్ని మార్చేరకంగా బిజెపి ఇతర పార్టీలు వాళ్ల అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని ఇది క్షమించరాని చర్యఅని విమర్శించారు.తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులెవరో ప్రతిపల్లెను అందులో ఉన్న చెట్టును అడిగిన పుట్టనడిగిన చెబుతుందని తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఆలనాటి తెలంగాణ సాయుధ పోరాట జ్ఞాపకాలు నేటికీ సజీవంగా ఉన్నాయని,పోరాటంలో ఒక్క చెమట చుక్క కూడా రాల్చని బిజెపి లాంటి పార్టీలు నేడు వితండవాదం చేస్తూ విలీనందినం జరపమని కోరకపోగా విమోచన దినంగా దీన్ని నిర్వహిస్తున్నారని,అసలు విమోచనమంటే అర్థం ఏమిటి ప్రశ్నించారు. ఉమ్మడి మహబూబ్నగర్ అంతా విస్తృతంగా ఈ ఉద్యమాన్ని ఉదృతంగా నడిపించారని సురవరం వెంకట్రామిరెడ్డి, లక్ష్మణా చారి, కటికినేని గోపాలరావు,సిఆర్ శర్మ,రంగమ్మ, పెరమల బాలయ్య,మాసయ్య, చిన్న లింగారెడ్డి, పెదలింగారెడ్డి, మహబూబ్నగర్ పట్టణానికి చెందిన అర్థతుల బేగ్ అనేకమంది వీరులంతా నడిచింది ఎర్రజెండాలోనే అని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి ఇప్పటికైనా గోల్కొండ కోటపై విలీన దినోత్సవం సందర్భంగా పతాకాన్ని ఎగరవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సభ్యులు హెచ్ ఆనంద్ జి,కే.కేశవులు గౌడ్, కన్నీరు నరసింహ,ఈర్ల చంద్రమౌళి, కొమ్ము భరత్, మారేడు శివశంకర్,బిజ్జా శ్రీనివాస్, శంకర్ గౌడ్, తుమ్మల శివుడు,రవీందర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి పోరాటం

**వరంగల్ :** మహబూబాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ఒంటరిగా ఉన్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును కొట్టేసేందుకు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దారుణానికి ఒడిగట్టారు. దొంగలతో ప్రతిఘటించిన వృద్ధురాలిని కొట్టి బావిలో పడేశారు. ప్రాణాలు వదిలినా ఆ వృద్ధురాలు తన చేతిలోని బంగారాన్ని మాత్రం వదలలేదు. స్థానికుల సమాచారంతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో జరిగింది. రాధమ్మ అనే వృద్ధురాలు ఒంటరిగా జీవనం కొనసాగిస్తోంది. రాధమ్మకు ముగ్గురు కుమారులు వారిలో ఇద్దరు మహబూబాబాద్ లో నివశిస్తున్నారు.. మరొక కుమారుడు సూరత్ లో స్థిరపడ్డారు. భర్త కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందాడు. దీంతో వృద్ధురాలు ఒంటరిగా జీవనం సాగిస్తోంది. అయితే ఆమె మెడలో ఉన్న బంగారంపై కన్నేసిన కొందరు దుండగులు కాజేసేందుకు ప్లాన్ చేశారు. రాత్రి సమయంలో రాధమ్మ ఒంటరిగా ఉంటుందని గమనించిన దుండగులు చోరికి